

# పాయలు

డి. కామేశ్వరి

సాయంత్రం ఆరుగంటలవేళ.

మామిడితోటలో చెట్టుక్రింద నులక మంచం వేసుకుని వెల్లకిలా పడుకుని విరగకాసిన మామిడికాయలని, గుత్తులు గుత్తులుగా వ్రేలాడుతున్న కాయలని తృప్తిగా చూసుకుంటున్నాడు రామయ్య. పరువానికి వస్తున్న బంగినపల్లి కాయలతో చెట్లు కలకలలాడుతున్నయి.

ఈ ఏడు కాపు బాగుంది అని రోజూ అనుకునేమాట మరోసారి అనుకున్నాడు రామయ్య ఎంతలేదన్నా అధమపక్షం చెట్టుకి మూడొందల కాయ దిగుతుంది. ఇరవై చెట్లకి 5, 6 వేల కాయలు ఖచ్చితంగా దిగుతాయి. వంద హీనపక్షం ముప్పై చూసుకున్నా. తను గుత్తకి తీసుకున్న పదకొండు వందలు పోగా ఆరేడు వందలన్నా మిగలాలి! ఆమాత్రం లేకపోతే తనకేం గిట్టుబాటవుతుంది. తోట గుత్తకి తీసుకున్నది మొదలు తోటకి అంకితం అయి పిందె పుట్టిందగ్గిరనించి కంటిపాపలా తోటని కాచుకుంటున్నాడు!

ఏదో దేముడు చల్లగా చూస్తే మరో పదిహేను ఇరవై రోజులకి కాయ పలక మారుతుంది. కాయ దింపేస్తే యింక నిశ్చింత తనకి! భగవంతుడి దయవల్ల ఈసారి గాలిదుమారాలు అట్టే లేవు.... యీ పదిహేనురోజులూ గడిచిపోతే కష్టపడితే ఫలం చేతికందొస్తుంది.

రోజూ చెట్లని చూసుకుంటూ అనుకునే మాటలే మరోసారి అనుకున్నాడు రామయ్య. కూడికలు, తీసివేతలు, హెచ్చవేతలు చేసి అలసిపోయిన రామయ్య

మెదడు అప్పుడే తిరిగిన చల్లగాలికి చిన్న కునుకుతీయడం ఆరంభించింది.

*     *

ఆ సమయానికి, అదే త్రోవని, సాయంత్రం చల్లగాలికి వ్యాహాళికి బయలు దేరారు పాతిక ముప్పైమంది కాలేజి విద్యార్థులు. వాళ్ళకి పాపం బొత్తిగా ఏం కాలక్షేపం కాకుండా వుంది. పరీక్ష లయి పోయాయి. ఫీరీ అయినా ఇంకా ప్రాక్టికల్స్ కానందున ఊర్లకి వెళ్ళడానికి అవకశ్యనిసరి వుండడం! పరీక్షలప్పుడే చదవ బుద్ధిపుట్టదు! పరీక్షలయ్యాక చదవ డానికి ఏముంటుంది? రోజల్లా యెండకి భయపడి గదుల్లో పేకాడుకుంటూనో, శృంగార పత్రికలు చదువుకుంటూనో కాలక్షేపం చేస్తున్నారు. ఉన్న సినిమా లన్నీ విడవకుండా ఒకటికి రెండుసార్లు చూడడం అయిపోయింది! హోటళ్ళని మహారాజపోషకుల్లా పోషిస్తున్నారు! అమ్మాయిల కట్టుబొట్లు గురించి థీసిస్ రాయడానికన్నట్టు శ్రద్ధగా, నిశితంగా పరీక్షించి వ్యాఖ్యానిస్తున్నారు? ఎన్నిచేసినా బొత్తిగా కాలేజికి వెళ్ళడం రావడం లేక కాలక్షేపం కాకుండా వుంది.

సాయంత్రం చల్లబడ్డాక, చూడాల్సిన సినిమాలు ఏం లేనందున షికారే గతి అని నిశ్చయించుకుని టిఫిన్లు తిని, స్నానాలుచేసి షైటు ప్యాంట్స్‌తో, బెల్ బోటమ్స్, గురూషర్టులు, పైజమా లాల్చీలు ఎవరికి తోచినట్లు వారు ముస్తా బయి బయలుదేరారు షికారుకి.

నలుగురైదుగురు జట్లుజట్లుగా కబుర్లు చెప్పుకుంటూ, నవ్వుకుంటూ, తుళ్ళు కుంటూ రోడ్డంతా ఆక్రమించి నడవ సాగారు.

వెడుతూ వెడుతూంటే రామయ్య మామిడితోట వాళ్ళదృష్టిని ఆకర్షించింది.

"ఒరేయ్ .... ఓ రెండు మామిడి కాయలు కోసుకుందామేమిటిరా....తింటూ పోవచ్చు" ప్రపోజ్ చేశాడొకడు.

"బంగినపల్లిలా వున్నాయి ...ఉప్పు కారంకూడా అక్కరలేదు...పదండి తలో కాయా కోసుకుందాం...." మరోడు అయిడియాని బలపరిచాడు.

"పదండి .... రండి .... " అంటూ అందరూ తోటవైపు నడిచారు. తోటకి చుట్టూ ముళ్ళకంచె, దానికి చిన్న కర్ర గేటు, దానికో తాళం కనిపించాయి.

"గేటు తాళం వేసుందిరా..." ఒకడు నీర్సంగా అన్నాడు.

"షేమ్...షేమ్ ...ఆమాట అనడానికి సిగ్గులేదురా- కాలేజిలో చదువుతూ.... ఇన్సల్ట్ .... వెధవ తాళం మనకేం అడ్డు... గెంతు....మగాడివి కాదురా."

తాళం తాళంలా వుండగానే నిమిషాల మీద అందరూ గేటు దుమికి తోటలో జొరబడ్డారు. నాలుగడుగులు వేయగానే పడుకున్న రామయ్య కనిపించాడు. "ఒరేయ్....తోటమాలి వున్నాడురా....." ఒకళ్ళిద్దరు గుసగుసలాడారు.

''ఏడిశాడు, వుండనీ .... అయినా బబ్బున్నాడులే .... గప్‌చిప్‌గా కోసుకు పోదాం....''

చేతికందినంతవరకు కొన్ని క్రింద నించే తెంపారు. అందనివాటికోసం చెట్లెక్కారు మరికొందరు.

అదేసమయంలో కమ్మని నిద్రలో వున్న రామయకి ఓ పీడకల వచ్చింది. తన తోటలోకి ఎవరో రాక్షసులు జొరపడి పదేసి చేతులతో కాయలన్నీ తెంపి ప్రోగులు పెడ్తున్నట్టు. తను కేక వేస్తూంటే వికటాట్టహాసం చేయడం ఆరంభించినట్లు కలొచ్చి ఉలిక్కిపడి లేచాడు. రాక్షసులు కాకపోయినా మనుష్యులే కాయలు కోస్తూండడం కనిపించింది. వికటాట్టహాసం కాకపోయినా గుసగుసలు వినిపించి ఇంకొకరే అనుకుని ఓ క్షణం అలా చూస్తూ వుండి పోయాడు. కాసేపటికి పూర్తిగా మెలుకువ వచ్చి కళ్లు నులుము కున్నాడు. కాయలు కోస్తున్న విద్యార్థులు యీసారి స్పష్టంగా కనిపించారు గబుక్కున లేచి ...''ఓరది, ఓరు కాయలు కోత్తుండారు ..'' కలత నిద్రలో లేచిన రామయ్య నంగి నంగిగా అరిచాడు.

చెట్టుమీద, చెట్టుక్రింద నించున్న వాళ్ళ చేతుల్లో కాయలు చూడగానే రామయ్య నిద్రమత్తు ఎగిరిపోయింది.

''ఏమ్ ఎవరుమీరు? కాయలన్నీ అట్టా ఎందుకు కోత్తున్నారు. ..దిగండి ముందు. ఓరు మీరు? నాతోటలో జొ పడి కాయలెందుకు కోత్తుండారు' కోపంగా హుంకరించాడు రామయ్య.

''ఏయ్ తాతా, ఎందుకలా అరుస్తావు మేం అన్ని కాయలు కోయంలే. తలి కాయ కోసుకున్నాం'' అని మామూలు క్రిందివాళ్ళు అన్నారు.

'ఓరినాయనో, బాబోయ్ .. అని కాయలు కోసేసినారు .. నాలుగు కాయ అవి, డెబ్భై ఎనభై కాయలు కోసినారు ఓరయ్యా మీరు, జబర్దస్తీగా నా తో కాయలు అడగకుండా కోసేసి ఇం మాట్లాడుతుండారు ...'' గుండెలు బా కున్నాడు రామయ్య.

''ఒరేయ్ . యింక చాలులే రండిర ఏడుస్తున్నాడు పాపం ....'' అడు తూంటే జవాబు చెప్పకుండా, తాత ఉద్ధరిస్తున్నట్టు పోజు పెట్టి నిర్లక్ష్యం మాట్లాడుతున్న వాళ్ళని చూసే స అతని కళ్లు బైర్లు కమ్మాయి ...

''ఏయ్ బాబులూ, ఆ కాయ లెక్క ఎట్టండి . సెప్పా సేయకుండా అ కాయలు కోపి యింకా రెండంటున్నార కోస్తే కోసేరు గాని అక్కడెట్టి ఎల్లం కావలిస్తే నాలుగు కాయలు పట్టు పొండి . సదూకున్న బాబులు యి దొంగ తనంగా జొరపడి కాయ కోత్తారా యిదేనేంటి ఇస్కూలులో సద కున్నారు.. .'' కోపం ముంచు కొస్తున సాధ్యమైనంత సౌమ్యంగానే అన్నా రామయ్య.

''ఏమిటి తాతా, ఇంత ఆర్భాటం చేస్తు
వు, ఇన్ని కాయలున్నాయి. మేమో
ని కోసుకుంటే ఏం పోయింది
.'' నవ్వుతూ నిర్లక్ష్యంగా అవి
సులు కొరుకుతూ వెళ్ళబోయారు
ర్థులు. వాళ్ళకి ''కాసిని'' లా
ంచిన కాయలు రామయ్యకి
క్కొక్క కాయ ఓ రూపాయిలా కని
గ్గాంది. ఒకటా రెండా డెభై కాయలు!
ణపదంగా కాచుకున్న తోట.

వాళ్ళ నిర్లక్ష్యం, వాళ్ళ మాటలు అన్నీ
సేసరికి తిక్క రేగింది రామయ్యకి.

''ఇన్ని కాయలు ఊరికే ఎవరిస్తా
య్య. కాయలు కావలిస్తే డబ్బిచ్చి
కెళ్లండి, అంతే!'' నిక్కచ్చిగా
డు తాత.

''డబ్బియాలా, ఎంతేమిటి?'' హేళ
అడిగారు కొందరు.

''రామయ్య మనసులో లెక్క కట్టు
డు.'' అరవై డెభై కాయలు
నారు. బజార్లో అమ్ముకుంటే ఇరవై
గాయ లొస్తాయి....పోనీ పదిహేను
గాయలిచ్చి పట్టుగెళ్ళండి....

''అబ్బో చాలా ఆశే!....వస్తాం....
చ్చి ఇస్తాంలే.'' నవ్వారు కొందరు.

'ఇదిగో బాబులూ, ఇందాకటి
సూత్తండాను...ఏటా ఎకసక్కాలు
లే మంచోడివి కాను .... కాయ
డ పెట్టి డబ్బిచ్చి పట్టిగెళ్ళండి....''
నా వాళ్ళ చేతుల్లో కాయలు గుంజు
మొదలు పెట్టాడు.


స్టూడెంట్లకి కోపం వచ్చింది. ''ఏయ్
తాతా....ఎవరనుకుంటున్నావు. మా
చేతిలో కాయలు లాగుకోడానికి నీ కెన్ని
గుండెలు?...మాతో అనవసరంగా తగ
లకు జాగ్రత్త.'' మొహాలు ఎర్ర
బరుచుకుంటూ అన్నారు కొందరు.

''మీరు ఓరయితే నాకేటి, నా
కాయలు కోసారు. కావలిస్తే డబ్బిచ్చి
అట్టిగెల్లండి కాదంటె కాయలొగ్గేయండి''
మొండిగా అన్నాడు రామయ్య కర్ర
వాళ్ళకి అడ్డుపెట్టి నిల్చుని

కర్ర అడ్డుపెట్టి నిల్చున్న రామయ్యని
చూడగానే అందరికి కోపం పౌరుషం
వచ్చేసింది. తమని....కాలేజి స్టూడెంట్లని
అష్టరాల్ మాలిగాడు ధిక్కరించడమా!
ముసలి వెధవ .... బొత్తిగా తమెవరో
తెల్సుకోకుండా తమనే ఎదిరించి మాట్లా
డడమా? మహామహా వాళ్ళే తమకి భయ
పడ్తారు! తమతో చాలలేక దండాలు
పెట్టి పూరుకుంటారు! సాధ్యమైనంత
వరకు తమజోలికి రారు! అలాంటిది యీ
తోట మాలిగాడు తమని లెక్కచేయ
కుండా ఎదిరిస్తాడా? తమెవరో, తమ
సంగతి ఏమిటో వీడికి తెలిసినట్టు లేదు.
తెలియ చెప్పాలి! తమతడాఖా రుచి
చూపించాలి! పూరుకోడం తమజాతికే
అవమానం!

''తాతా, ఇందాకటినించి పోనీగదా
అని చూస్తున్నాం...అనవసరంగా మాతో
తగిలితే జాగ్రత్త...'' ఆఖరి వార్నింగ్

యువ




యిచ్చారు.

"ఊరుకోక ఏం చేస్తారు ." రామయ్య బింకంగా ఎదిరించాడు.

రామయ్య సవాల్ వినగానే వాళ్ళ గుండెలు పౌరుషంతో ఎగిసిపడ్డాయి! ఒకళ్ళ మొహాలు ఒకరు చూసుకున్నారు... కళ్ళతో మాట్లాడుకున్నారు ముందు....ఆ తర్వాత ఇంగ్లీషులో మాట్లాడుకున్నారు.

అంతే!... బిలబిలలాడుతూ కోతుల్లా చెట్లమీదకి ఎగబ్రాకారు అందరూ. రామయ్య జరిగేదేమిటో తెలుసుకునే లోపలే చెట్లమీదనించి టపటపకాయలు రాలిపడడం ఆరంభించాయి. రామయ్య తెల్లపోతూ ఒక్క క్షణం అలా నిలబడి తరువాత వెర్రివాడిలా అరవడం ఆరంభించాడు

"ఏయ్....ఏయ్ ...బాబూ, ఏంటిది, కాయలు ఎందుకలా తెంపేస్తున్నారు. దిగండి....దిగుతారా లేదా?...." చె మధ్య పరుగులు పెడ్తూ గగ్గోలు పెట్టాడు

"దిగుతాం, దిగుతాం .... క్రింద కాయలు లెక్కెట్టుకుంటూ వుండు హేళనగా నవ్వుతూ అన్నారు.

రామయ్యకి మతిపోయింది. చెయ్యాలో అర్థంకాలేదు. 'ఓరి నా నోయ్ .. నా కొంప కూల్చేస్తున్నారు. ఓరి వీరిగా, అప్పన్నా . నర్సిం రండిరా....రండి, నా తోట కాయ రాల్చేస్తున్నారు....రండిరా... వరేయ్. దొంగెదవల్లారా దిగుతారా లేదా? మీ పొయ్యేకాలంరా .... నా మామిడికాయ రోయ్....నా కాయలు....నా నోట దుమ కొట్టేత్తున్నారు బాబో. నేనేటి సేతు బాబో...." కేకలు పెడ్తూ తోటంతా ప

ఫలు పెట్టాడు. చుట్టుప్రక్కల తోటల్లో
ఎవరూ లేనట్టున్నారు. రామయ్య కేకలకి
ఎవరూ రాలేదు.

"ఒరేయ్....దిగుతారా లేదా ...చంపే
స్తాను దిగండి. కాయలు తెంపుతే చేతులు
నరగ్గొట్తాను" అంటూ కర్రతో చెట్టుమీద
ఉందిన నలుగురయిదుగురి కాళ్లమీద
కొట్టాడు రామయ్య.

కెవ్వుమన్నారిద్దరు...ఒక్క క్షణం ఆగి
పోయారు అందరూ. ఆ వెంటనే
కోశంతో ఊగిపోయారు అందరూ.
"స్కౌండ్రల్! మమ్మల్నే కొట్టేంత
మొనగాడివిరా, ముసిలివెధవ్వని యిందా
కటివించి వూరుకున్నాం .... వరేయ్ ....
చూస్తున్నారేమిటి, ముసిలిపీనుగుని ఓ
చెట్టుకి వేసి కట్టేయండి...." హుంక
రించారు కొందరు. కొందరు చెట్లమీద
నుంచి వురికి గింజుకుంటున్న రామయ్యని
గాక్కెళ్లి తీసికెళ్లి తలగుడ్డ ఊడలాగి
నోటి పెట్టి చేతులు వెనక్కనించి చెట్టుకేసి
కట్టేశారు.

రామయ్య తిట్టాడు. బెదిరించాడు.
"దొంగెదవల్లారా, గుండు ఎదవల్లారా...
మి అందర్నీ పోలీసులకి పట్టించకపోతే
చూసుకోండి ..." చాతకాని ఆవేశంతో
ఆక్రోషంతో, కోపంతో అరిచాడు
రామయ్య.


"రండిరా, యింక జాలిపడకూడదు
ముడిమీద." మళ్ళీ చెట్లెక్కారు అందరూ.
కాతులు టపటప రాలిపడుతున్నాయి.
కొన్ని కోసి చేతికందినంతదూరం విసి
రేస్తున్నారు .... మరికొన్ని కొరికి కొరికి
పారేస్తున్నారు .... క్రింద పడినవాటిని
బూటుకాళ్ళతో పచ్చడి చేస్తున్నారు
కొందరు....

నోటమాటరాక గుడ్లప్పగించి చూడ్డం
మొదలుపెట్టాడు రామయ్య. కళ్ళముందే
కన్నబిడ్డల కాళ్ళుచేతులు నరికి పారే
స్తున్నట్టు గిజగిజలాడాడు. గొంతునిండా
దుఃఖం పొంగివచ్చింది. ఎన్నాళ్ళ కష్టం!
ఎంత ఆశ! పదకొండువందలు! కళ్ళ
ముందే అంతా మట్టిగొట్టుకుపోతూంటే.
నిస్సహాయంగా చూస్తూ నిలబడ్డాడు.
ఇంక లాభంలేదని.

"బాబూ, మీకు దండం పెడతాను . .
కాయలు కోయకండి బాబులూ, నా నోట
మట్టిగొట్టమాకండి....దిగండి బాబూ . .
మీ కాళ్ళకి మ్రొక్కుతాను నన్ను నాశనం
చెయ్యకండి బాబూ .... కాయలు రాల్చ
కండి బాబూ....నన్ను సంపేయమాకండి
....మీకు నమస్కారం పెడతాను....వగ్గే
యండి బాబూ...." దీనంగా ప్రార్థిం
చడం మొదలుపెట్టాడు.

"ఏం, ఇందాక అంతపెద్ద కబుర్లు
చెప్పావు .... కాళ్ళబేరానికి దిగావేం ....
పోలీసులకి రిపోర్టు యిస్తానన్నావుగా
యియ్యి....' హేళనగా నవ్వారు

"బాబూ, తప్పయినాది....లెంపలేసు
కుంటున్నాను...వగ్గేయండి బాబూ, కోయ
మాకండి బాబూ...." ఆశగా ప్రార్థిస్తూనే




వున్నాడు రామయ్య.

"వెళ్ళు వెళ్ళు .... పోలీసులొచ్చి కాపాడుతారు నిన్ను...."

పోలీసులేం చెయ్యలేరని పాపం రామయ్యకేం తెలుసు? తెలీదు కనకే పోలీసులొచ్చి రక్షిస్తారని భ్రమపడ్డాడు. స్టూడెంట్ల పేరుచెపితే పోలీసులే బెదురుతారని రామయ్యకి తెలీదు! రిపోర్టుయిస్తే ఏ ఇనస్పెక్టరూ..."స్టూడెంట్లా...వాళ్ళతో ఎందుకు తగిలావయ్యా తాతా ఇలా నీవు వచ్చి రిపోర్టుచేశావని తెలిస్తే రేపొద్దుటికి ఆ చెట్లుకూడా మిగలకుండా పీకి నామ రూపాల్లేకుండా చేస్తారు నీ తోట .... వాళ్ళతో అనవసరంగా తగువు పెట్టుకోకుండా వుండాల్సింది. తప్పు వాళ్ళదే అనుకో .... కానీ ఏం చేస్తాం .... వాళ్ళ రోజులు ఇవి...సాధ్యమైనంతవరకు వాళ్ల జోలికి పోకూడదు....ఎవర్నని. ఎంద నని అరెస్ట్ చేయమంటావు? ఏ కాలే వాళ్ళు .... పేర్లేమిటి, వూరేంటి. ని తెల్సా, నాకు తెల్సా....ఖర్మకాలి ఎవ మీదనన్నా ఏక్షన్ తీసుకున్నామనుకో... వూర్లో కాలేజీల వాళ్ళందరూ ఏక వూరు తగల బెట్టేస్తారు....ఏం చెయ మంటావు చెప్పు...." అని అంటాడ రామయ్యకి తెలియదు!

రామయ్య ప్రార్థనలు, దీనాలాపాల కన్నీళ్ళు ఏవి వాళ్ళకి అడ్డు రాలేదు.. వాళ్ళు చెయ్యదలచింది చేసేసారు.. చూస్తుండగానే ఓ అరగంటలో తోటం ధ్వంసమైంది. అంతవరకు కలకలలా తున్న తోట రణరంగంలో శవా పడివున్నట్టు చితికిపోయిన కాయలతో రాలిపోయిన కాయలు, ఆకులతో కొవ

లతో శ్మశానంలా తయారయింది.

పని పూర్తికాగానే చెట్లుదిగి వీరుల్లా నడుంమీద చేతులేసుకుని రొమ్ముచాచుకుంటూ రామయ్య దగ్గరకి వచ్చి నిలబడ్డారందరూ

రామయ్య స్థాణువులా నిల్చున్నాడు. ఓపిక వున్నంతవరకు అరిచాడు. ప్రార్థించాడు. ఏడిచాడు. ఏది లాభంలేదని తేలాక చేష్టలుదక్కి నిల్చున్నాడు కళ్ళెదుట జరిగిన భీభత్సం, సర్వనాశనం చూసేసరికి అతని బాహ్య స్మృతి పోయింది గుడ్లప్పగించి చూస్తూ నిల్చున్నాడు.

''ఏం చిట్టితండ్రీ. అలావున్నావేం?'

''పాపం, షాకు తిన్నాడురా....''

''హు....మనతో తగువు.. కొరివితో తలగోక్కోడం అని తెలియదు....పోని గదా అని ముందు వూరుకుంటే మనల్ని కొట్టేడు....మనం వూరుకుంటామా....'' సమర్థించుకుంటూ అన్నారు కొందరు.

''పూర్ ఫెలో మన సంగతి తెలిసి వుండదు....''

''నాన్న....మా తండ్రీ ఏడవకు.... ఁ....చ్....ఏడవకు చిట్టి తండ్రీ ...ఏడవకు....'' సినిమాపాట పాడాడు మరోడు.

''కన్నతండ్రీ .... యీ కాయలన్నీ ఏరుకుని బజారు పట్టిగెళ్లి అమ్ముకో.... మేం యీయాల్సిన పదిహేను రూపాయలు రాకపోవులే....మేం యీయాల్సిన గానికింద జమకట్టుకో....'' విట్టువేశా రొకడు.

''ఇంకేడవకు నాన్నా .... కళ్లు తుడుచుకో....'' గడ్డంపట్టుకు ఓదార్చాడు మరోడు.

''మరి వెళ్ళొస్తాం....టా....టా.... ఛీరియో ''

''వరేయ్....కట్లు విప్పేద్దామా?''

''ఉండనీ మనదేం పోయింది .... ఎవడో వచ్చి విప్పుతాడులే....''

''విప్పితే, మళ్ళీ వెంటపడుతాడు.... ఉండనీ....''

''ఏడిశాడు .... మళ్లీ జన్మలో కూడా యింక మనజోలికి రాడు....''

''పదండిరా పోదాం, చీకటి పడుతూంది....''

''టా .... టా .... వస్తాం తాతా .... గుర్తుంచుకో....మరిచిపోకేం....''

నవ్వుకుంటూ, తోసుకుంటూ, ఛలోక్తులతో, హాస్యాలతో చేతులూపి వెళ్ళిపోతున్నవాళ్లని చూడడంలేదు రామయ్య. చితికిపోయి, రాలిపోయిన కాయలవంకా లేదు రామయ్య దృష్టి! .... శూన్యంలోకి వుంది ఆ చూపు!

''బలే మంచి కాలక్షేపం అయింది కాదురా ఇవాళ....''

''తోచడం లేదనుకుంటూంటే .... యీ సాయంత్రం బలేగా కాలక్షేపం అయింది.''

అలనాటి వీరులని, యోధులని మరిపించే సాహసకృత్యాలు చేస్తున్నంత ఆనందంగా, గర్వంగా ఛాతీ విరుచుకుంటూ నడవసాగారు విద్యార్థులు.

---